రామనామస్మరణతో పులకించిన భక్తజనం

మంథని: శోభాయాత్రలో పూజలు చేస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

జ్యోతినగర్: అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చందర్, కార్పొరేటర్లు, భక్తులు

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాలు, ఇండ్ల వద్ద రామాలయాన్ని పోలిన రంగవల్లులు వేశారు. అన్నదానం నిర్వహించారు.

-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

పెద్దపల్లి టౌన్ : అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం, బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజున రామనామస్మరణతో భక్తజనం పులకించింది. ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పలు చోట్ల ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి భక్తులు వీక్షించి ఆనందపరవశులయ్యారు. రామమందిరం ప్రారంభోత్సవాన్ని చందపల్లి శ్రీరామ పంచముఖ హనుమాన్ ఆలయంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ భక్తులతో కలిసి వీక్షించారు.

జూలపల్లి మండలం కుమ్మపల్లె బీరన్న ఆలయం నుంచి డప్పు చప్పుళ్లతో శోభాయాత్రగా బయలుదేరి రామనామ సంకీర్తన చేశారు. కోనరావుపేటలోని రామాలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఇంటింటా రామజ్యోతి వెలిగించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, సర్పంచ్ కూసుకుంట్ల మంగ, బీఆర్ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కొప్పుల మహేశ్, మాజీ సర్పంచ్ పొట్టాల మల్లేశం పాల్గొన్నారు.

ధర్మారంలో శోభాయాత్ర

ధర్మారం మండల కేంద్రంలో రామభక్త బృందం, శ్రీ రామాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్త బృందం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌లో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, మందిరం ప్రారంభోత్సవాన్ని భక్తులు వీక్షించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక శ్రీ భక్తాంజనేయ ఆలయం, శ్రీ రామాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పూస్కూరు పద్మజ, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు దంపతులు, రామ భక్త బృందం సభ్యుడు ఇప్పనపల్లి సురేందర్ విప్ లక్ష్మణ్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు, అన్నదానాలు

ఓదెల మండలం నాంసానిపల్లిలోని అభయాంజనేయ స్వామి ఆలయాన్నిఎమ్మెల్యే విజయరమణారావు దర్శించుకున్నారు. ఇక్కడి ఆంజనేయస్వామి ఆలయానికి బీఆర్ఎస్ నాయకుడు, సర్పంచ్ దంపతులు పోతుగంటి రమ-రాజుగౌడ్ మైక్‌సెట్‌ను వితరణ చేశారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు

కాల్వశ్రీరాంపూర్ మండలంలక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయరమణారావు పూజలు చేశారు.

విద్యార్థుల ర్యాలీ..

పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌లోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్, అధ్యాపకులు, పాల్గొన్నారు. మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కోదండ రామాలయంలో కల్యాణోత్సవం

రామగిరి, జనవరి 21: రత్నాపూర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు హాజరై పూజలు చేశారు. మండలంలోని పలు ఆలయాల్లో శ్రీపాదరావు ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ప్రత్యేక పూజలు చేశారు.

రామనామస్మరణ

మంథని పట్టణ ప్రజలు తమ భక్తిని చాటుకున్నారు. మంథని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం నుంచి సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేకంగా ఆలంకరించిన వాహనంలో ఊరేగించారు. శోభాయాత్రలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని పూజలు చేశారు. మంథని మండలంలోని పలు ఆలయాల్లో సాయంత్రం వేళలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శనతో పాటు భజనలు చేశారు. ఆర్జీ-2 జీఎంఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు.స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో జీఎం సీతారాముల ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన జగ్నానాథాచార్యులు, మధుసూదనాచార్యు లు, భానుచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో ఆలయ కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్, గౌతమినగర్లలోని భక్తాంజనేయస్వామి ఆలయాల్లో ఉత్సవ విగ్రహాలకు రక్షా స్తోత్ర పారా యణం, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం చేశారు. విశ్వభారతి స్కూల్‌లో రామమందిర నమునాను రూపొందించి దీపాలు వెలిగించారు. రామగుండం 13వ డివిజన్ విఠల్‌నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు రఘు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. వీర్లపల్లికి చెందిన కడారి సరోజనా భీంరావు అన్నదానం చేశారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్పొరేటర్లు రాకం లత దామోదర్, బొడ్డు రజిత రవీందర్ పాల్గొన్నారు. కాగా రాత్రివేళ ఇంటింటా దీపాలు వెలగించారు.

హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం

ఎన్టీపీసీ మూడో డివిజన్ మేడిపల్లిలో పునర్నిర్మించిన హనుమాన్ ఆలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్, మున్సిపల్ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ శారద, కౌశిక లతా హరి ఉన్నారు. తీశారు.

రామగిరి : రత్నాపూర్ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ధర్మారం : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ఓదెల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

మల్లన్న ఆలయాభివృద్ధికి కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, జనవరి 22: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు తెలిపారు. సోమవారం మల్లన్న ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. మల్లన్న ఆలయ అభివృద్ధికి సీఎంతో పాటు మంత్రులను కలిసి నిధుల మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఓదెలలోని రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మొదటిసారి ఆయా ఆలయాలకు వచ్చిన ఎమ్మెల్యేను నాయకులు, గౌడ కులస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఈవో సదయ్య, డైరెక్టర్ బత్తుల రమేశ్, నాయకులు ఆకుల మహేందర్, బోడకుంట చినస్వామి, మూల ప్రేంసాగర్‌రెడ్డి, గోపు నారాయణరెడ్డి, చింతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, గుండేటి ఐలయ్యయాదవ్, నిమ్మనాయక్, బైరి రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దశలా వారీగా గ్యారెంటీల అమలు

సుల్తానాబాద్ రూరల్, జనవరి 22: ఎన్నిల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని కందునూరిపల్లిలో నిర్మించిన జీపీ భవవాన్ని సర్పంచ్ పన్నా స్వరూప-తిరుపతి కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతంపలికి, సన్మానం చేశారు. ఇక్కడ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, జడ్పీటీసీ మినుపాల స్వరూప, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, డీఈ దేవేందర్ నాయకులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి దశల వారీగా నిధులు

పెద్దపల్లి రూరల్, జనవరి 22: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గ్రామాల అభివృద్ధికి దశల వారీగా నిధులు మంజూరు చేస్తామని, గ్యారంటీల అమలుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. చీకురాయిలో సోమవారం సాయంత్రం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. క్కడ సర్పంచ్ బండారి త్రివేణి, జడ్పీటీసీ బండారి రామ్మూర్తి పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

పెద్దపల్లి: మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జనవరి22: జిల్లాలో గణతంత్ర వేడుకల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం రోజున వివిధ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలను ఈనెల 24లోగా సమర్పించాలని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం జిల్లాలోని వీఐపీలందరికీ తప్పనిసరిగా ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పెద్దపల్లి ఆర్డీవో సీహెచ్ మధుమోహన్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించేందుకు కృషి చేయాలని, వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమై మాట్లాడారు. అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పరిశీలించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. ఒక్కో జిల్లా అధికారిని రెండు ప్రభుత్వ పాఠశాలలకు ఇన్‌చార్జిగా నియమించాలన్నారు. ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న పాఠశాలల్లో 100 శాతం ఉత్తర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులతో మాట్లాడి, విద్యార్థుల పురోగతిపై చర్చించాలని సూచించారు. కలెక్టరేట్‌లో సైతం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతి రోజు కొంతమంది తల్లిదండ్రులకు ఫోన్ చేస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్లు, ఉన్నతాధికారులు తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలు చదువుకునేలా ఇంటిలో ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణ కల్పించాలని కోరాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ముఖ్యమైన పాఠ్యాంశాలతో కూడిన వర్క్ బుక్ తయారు చేసి అందించామని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాసమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సీహెచ్ మధుమోహన్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ విడుదల

తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం (టీఏవోఎస్) 2024 డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తన చాంబర్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో డీఏవో దోమ ఆదిరెడ్డి, టీఏవోఎస్ రాష్ట్ర సహ అధ్యక్షుడు జే కాంతారావు, జిల్లా అధ్యక్షుడు కే ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డీ నాగార్జున, ఎం ఉమాపతి, వ్యవసాయ అధికారులు ప్రమోద్, మోహన్, రాంబాబు, అలివేణి, ప్రత్యూష, అనిత, శ్రీకాంత్, డేవిడ్ రాజు ఉన్నారు.

ఓసీపీ-5, 2ఏ గనుల సందర్శన

గోదావరిఖని ,జనవరి 22: సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్ సోమవారం జీడీకే-2ఏ, 5 ఓసీపీ గనులను సందర్శించారు. డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి వచ్చిన ఆయనకు ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఓసీపీ-5 వ్యూ పాయింట్ వద్ద మ్యాప్‌లను పరిశీలించి గ్యాలరీలో జరుగుతున్న పనిని పరిశీలించి భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి తగు సూచనలు సలహాలు చేశారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా వివరాలను జీఎంను అడిగి తెలుసుకున్నారు. ఓసీపీ క్వారీలోకి వెళ్లి కోల్ బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానంపై చర్చించారు. కోల్ డంపింగ్ యార్డు వద్ద బొగ్గును పరిశీలించారు. 2ఏ గనిలోకి వెళ్లి రక్షణ చర్యలను పరిశీలించారు. ఇక్కడ పీఓ చంద్రశేఖర్, ఎన్‌వీరావు, అనిల్ గబాలే ఉన్నారు.

దొంగతుర్తిలో అధికారుల విచారణ

ధర్మారం,జనవరి22: దొంగతుర్తిలో పల్లె ప్రగతి నర్సరీలోని ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తికి సర్పంచ్ కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయంపై తహసీల్దార్ రజిత, ఎంపీడీవో జయశీల, ఎస్ఐ టీ సత్యనారాయణ సోమవారం విచారణ జరిపారు. గ్రామంలోని వేంకటేశ్వరాలయానికి వేమునూరి లింగయ్య రెండు గుంటల భూమి ఇవ్వటానికి అంగీకరించాడు. దానికి ప్రత్నామ్నాయంగా లింగయ్య పొలానికి వెళ్లేందుకు గ్రామ శివారులోని పల్లె ప్రగతి నర్సరీకి చెందిన ప్రభుత్వ భూమిని 16 ఫీట్ల వెడల్పుతో కేటాయించాలని సర్పంచ్ పాలకుర్తి సత్తయ్య నిర్ణయించి తన లెటర్ ప్యాడ్‌పై గ్రామస్తులతో ఈ నెల 13న సంతకాలు చేయించి తీర్మానించారు. దీనిని ఆక్షేపిస్తూ ఎంపీటీసీ దాడి సదయ్య ఈ నెల 17న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీనిపై అధికారులు విచారణ జరిపారు. సర్పంచ్,ఎంపీటీసీలతో పాటు ఉప సర్పంచ్ ముత్యాల చంద్ర శేఖర్, గ్రామస్తుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ప్రభుత్వ భూమిని కేటాయించే అధికారం ఎవరికి ఉండదని అధికారులు స్పష్టం చేశారు. దారి సమస్యపై లింగయ్య దరఖాస్తు ఇస్తే కలెక్టర్‌కు పంపిస్తామని, ఉన్నతాధికారులదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు.

రైలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 22: పట్టణంలోని 13వ డివిజన్ విఠల్‌నగర్‌లో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు బొగ్గు రైలు ఢీకొని ఆకుల మహేశ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. విఠల్‌నగర్‌కు చెందిన మహేశ్ రైలు పట్టాలు దాడుతుండగా సింగరేణి ఓసీపీ నుంచి ఎన్టీపీసీకి బొగ్గు రవాణా చేసే రైలు ఢీకొంది. దీంతో అతని ఎడమ చెయ్యి నుజ్జు నుజ్జయింది. బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్ అక్కడికి చేరుకొని మహేశ్‌కు సహాయ చర్యలు అందించారు.

2ఏ గని ప్రమాదంలో మైనింగ్ సర్దార్‌కు గాయాలు

గోదావరిఖని, జనవరి 22: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-2ఏ గనిలో సోమవారం జరిగిన ప్రమాదంలో మందల సమ్మిరెడ్డి అనే మైనింగ్ సర్ధార్ తీవ్రంగా గాయపడ్డాడు. గనిలో బొగ్గు బయటకు తీసుకు వచ్చే టబ్బుల లింకు తెగి కార్మికుడిని ఢీకొట్టడంతో ఆయన కాళ్లు చేతులు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. మొదట 'ఖని'సింగరేణి దవాఖానకు అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు హైదరాబాద్ కామినేని వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న ఏడుగురు కార్మికులు టబ్బులు తగలకుండా తప్పించుకున్నారు. కాగా, యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని గుర్తింపు సంఘం కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకుడు ఆరెల్లి పోచం ఆరోపించారు. ఉత్పత్తి లక్ష్యం చేరుకోవాలని రక్షణ చర్యలు గాని జాగ్రత్తలు గాని తీసుకోకపోవడం, క్రమం తప్పకుండా రక్షణ సమావేశాలు నిర్వహించకపోవడమే ఈ ఘటనకు కారణమని, యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు రామస్వామి, వెంకటరెడ్డి, ప్రభుదాస్ ఉన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికుల ధర్నా

గోదావరిఖని, జనవరి 22: కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం రిటైర్డ్ కార్మికులు ధర్నా చేశారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు సీతారామయ్య, రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. విరమణ కార్మికులకు కోల్‌మైన్ పెన్షన్ పెంచాలని, దేశవ్యాప్తంగా అపరిమిత వైద్య సేవలందించాలని, సింగరేణి దవాఖానల్లో సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డులో కోత విధించవద్దని, అధికారులకు, ఉద్యోగులకు ఒకే రకమైన మెడికల్ కార్డు ఇవ్వాలని, ఆరు గ్యారెంటీలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆళవందార్ వేణు మాధవ్, బీరయ్య, నర్సింగరావు, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, రాజయ్య, వెంకటేశ్వర్లు, గజెల్లి వెంకటయ్య ఉన్నారు.

సదరం క్యాంపునకు స్పందన

ఎలిగేడు, జనవరి 22: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం ఏర్పాటు చేసిన సదరం క్యాంపునకు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని 12 గ్రామాల నుంచి 162 మంది వచ్చారు. డాక్టర్ నిస్సీ క్రిస్టినా, హెచ్ఎస్ఏ నాగరాణి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, వైద్యసిబ్బంది కే లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 22: పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సదరమ్ క్యాంపునకు ఎంపిక చేసేందుకు స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేశారు. రాఘవాపూర్, రాగినేడు పీహెచ్‌సీల వైద్యులు లావణ్య, శ్రావణ్ కుమార్ దివ్యాంగులకు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు.

మంథని రూరల్, జనవరి 22: గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో సోమవారం సదరం క్యాంపును ఏర్పాటు చేశారు. డాక్టర్ సృజన్ 254 మందికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇక్కడ ఎంపీపీ కొండ శంకర్, సర్పంచ్ పోగుల సదానందం, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 22: ముత్తారం పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి 288 మంది హాజరైనట్లు ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ తెలిపారు. వారికి డాక్టర్ అమరేందర్‌రావు పరీక్షలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి22: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం సదరం క్యాంపు నిర్వహించారు. ఇక్కడ తహసీల్దార్ జాహెద్‌పాషా, డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్ కుమార్ ఉన్నారు.

అవగాహన..

పెద్దపల్లి రూరల్, జనవరి 22: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ దయా అరుణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేశారని ఫిర్యాదు

ముత్తారం, జనవరి22 : తమపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారని మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని వంశీ కృష్ణ ముత్తారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం సాయంత్రం 6గంటల సమయంలో గ్రామానికి చెందిన ఎర్రం సురేష్ , రేగుల గట్టయ్య తన కారులో వచ్చి తమ కుటుంబపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. స్థానికులు గమనించి అక్కడికి రావడంతో కారులో వచ్చిన వారు పారిపోయారని తెలిపారు. తన తల్లిదండ్రులకు తీవ్ర గాయాలయ్యాయని, దవాఖానలో చేర్పించి చికిత్స చేయిస్తున్నామని తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని వంశీకృష్ణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్ ఐ మధుసూదన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మోడల్ స్కూల్ విద్యార్థినికి సాయం

విద్యార్థినిని సన్మానిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం,జనవరి22: ధర్మారంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థిని భూ క్యా ప్రవళిక అండర్- 19 ఎస్జీఎఫ్ సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. విద్యార్థినికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ. 5 వేలు అందించి అభినందించారు. కొత్తూరుకు చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ రూ.5 వేలు పంపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నెదీన, పీఈటీలు కొమురయ్య, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్‌ను కబ్జా చేసి కూల్చేశారు

కమిషనర్‌కు ఏడో డివిజన్ కార్పొరేటర్ ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న 7వ డివిజన్ కార్పొటరేటర్ రమాదేవి, బస్తీ పెద్దలు

కోల్‌సిటీ, జనవరి 22: రామగుండం బల్దియా ఏడో డివిజన్ పెసరివాడలో 30 ఏండ్ల నుంచి ఉన్న సులభ్ కాంప్లెక్స్‌ను కొందరు కబ్జా చేసి రాత్రికి రాత్రే కూల్చివేశారని స్థానిక కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. సోమవారం బల్దియా కమిషనర్ నాగేశ్వర్, తహసీల్దార్ కుమారస్వామికి ఫిర్యాదు చేశారు. 30 యేళ్ల క్రితం అప్పటి మున్సిపల్, సింగరేణి సహకారంతో సామూహిక మరుగుదొడ్లు నిర్మించారని, అయితే నీటి వసతి లేకపోవడంతో కొంతకాలంగా నిరూపయోగంగా ఉన్నదన్నారు. ఈ క్రమంలో పెంచాల తిరుపతి మరికొందరు కబ్జాదారులతో కలిసి ఈనెల 15న రాత్రికి రాత్రే కూల్చివేయించారన్నారు. డివిజన్ ప్రజలు వెళ్లి అడగగా, బెదిరింపులకు దిగాడు. ఆ భూమికి తమకు పట్టా ఉందంటూ దౌర్జన్యం చేశారన్నారు.

దవాఖానలో ఎస్టీపీ పనులు ప్రారంభం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి, 22: గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో సోమవారం సీనరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(ఎస్టీపీ) పనులు ప్రారంభమయ్యాయి. రూ. 1.18కోట్లతో నిర్మించనున్న ఈ ప్లాంటును దవఖానలోని 85 పడకల విభాగం పక్కన పునాదు పనులను ప్రారంభించారు.

కూల్చివేతకు 23న బహిరంగ వేలం

క్రిటికల్ కేర్ సెంటర్ భవన నిర్మాణానికి ఆటంకంగా ఉన్న ప్రభుత్వ దవాఖాన ఆవరణలోని పాత యూనియన్ కార్యాలయం, ఉపరితల రిజర్వాయర్ కూల్చివేత పనుల